
# ప్రీ ఫైనల్ పరీక్షలు -10 వ తరగతి -సాంఘిక శాస్త్రం

## జవాబులు

సెక్షన్-1

1. అధిక లింగ నిష్పత్తి పైకి కనబడని వివక్షను చూపును.
2. నైరుతి రుతు పవనాలు
3. అంతర్జాతీయ వ్యాపారమును సరళీకరించుట
4. ప్రాథమిక రంగము
5. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గ్నైజేషన్
6. ఆంధ్ర ప్రదేశ్
7. ముస్లిం లీగ్ – మౌలానా ఆజాద్
8. డా . బి. ఆర్. అంబేద్కర్
9. అమెరికా అధ్యక్షుడు ఎఫ్ . డి. రూస్ వెల్ట్
10. 1933 లో హిట్లర్ చే చేయబడ్డ యూదుల సామూహిక మారణ కాండ
11. నాగాలాండ్
12. ప్రదేశం c

సెక్షన్ -2

13. గండక్, కోసి , సోన్,గోమతి ,గగ్గర్
14. హరిత విప్లవం అధిక పంటల ఉత్పత్తి కి దారితీసింది . దీనికి కారణం 1. సాగు భూమి పెరగటం 2. రెండు పంటల విధానం 3. అధిక దిగుబడి వంగడాల వినియోగం .
15. వ్యాపారం పై ప్రభుత్వ నియంత్రణ , నిరోధాలను తొలగించటమే సరళీకరణ .
16. లేదు. 1929,1930 ల లో జరిగిన లాహోర్ తీర్మానంలో కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్యం మరియు స్వాతంత్ర్యం లను డిమాండ్ చేసింది.1935 చట్టంలో మనకు ఇవ్వబడిన అధికారాలు సరిపోవు .కావున కృతజ్ఞతలు తెలుపనవసరం లేదు .
17. ఈ చట్టం జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. అవి 1. జమ్ము& కాశ్మీర్ 2. లడాక్
18. 1) యుద్ధం వద్దు శాంతి ముద్దు 2) యుద్ధం వినాశకరం – శాంతి అభివృద్ధి దాయకం
19. బార్ పటం 

20. అమెరికా , స్పెయిన్ , ఇటలీ , చైనా

సెక్షన్-3

21. వెర్సయిల్స్ ఒప్పందం షరతులు : 1. జర్మని వద్దనున్న అల్ సెస్ లోరేన్ ప్రాంతాలను ఫ్రాన్స్ కు ఇవ్వబడ్డాయి . 2. జర్మనీ కొన్ని భూభాగాలను మరియు కాలనీలను బలవంతంగా అప్పగించవలసి వచ్చింది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ఉన్న భూభాగంలో జర్మనీ దాదాపు 13.5 భూభాగాన్ని కోల్పోయింది 3. యుద్ధం వల్ల జరిగిన నష్టాలకు జర్మనీ మాత్రమే బాధ్యత వహించింది మరియు

మిత్రరాజ్యాలకు భారీ నష్టపరిహారం చెల్లించాలని కోరింది.  4..జర్మని సైన్యాన్ని లక్షకు పరిమితం చేశారు .ట్యాంకులు మరియు జలాంతర్గాములను ఉంచడానికి అనుమతించబడలేదు.

22. 1. జర్మని జనాభాలో యూదులు కేవలం 0.75% మాత్రమే ఉన్నారు  2. నాజి భావజాలం మెజారిటీ సూత్రాలపై ఆధారపడి ఉంది  3. జర్మన్ల జాతి ఆధిపత్యం కోసం  వారు మైనారిటీలైన యూదుల సామూహిక నిర్మూలనకు పాల్పడ్డారు.  4. అన్ని సమస్యలకు ప్రధాన కారణం యూదులేనని హిట్లర్ నిందించెను  5. అంతేకాకుండా హోలోకాస్ట్ లో 6 మిలియన్ల మంది ప్రజలు మరణించారు.

23. దేశంలోని కొన్ని ప్రాంతాలలో  చదవడం ఎలాగో చాలా  ప్రజలకు తెలియదు, వారికి స్వతంత్ర గుర్తింపు లేదు .

వారి తండ్రులు లేదా భర్తల పేర్లతో పిలుస్తారు, స్త్రీలకు సమాన హక్కులు ఉండాలంటే ఈ పరిస్థితి మారాలి.

నిరక్షరాస్యత మరియు సామాజిక అసమానత్వం ప్రధాన సమస్యలు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి నాటి ఎన్నికల సంఘం రోజువారీ జీవితం లో వాడే అనేక గుర్తులను అభ్యర్థులకు కేటాయించి సమస్యను అధిగమించారు.

24. ముడి పదార్థాలు అసంపూర్తిగా ఉన్న వస్తువులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి తీసుకెళ్లడానికి మెరుగైన నెట్‌వర్క్ సౌకర్యాలను అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి సేవా రంగం సహాయపడుతుంది.  సేవా రంగం చాలా దేశాల్లో GDPకి ముఖ్యమైన సహకారాన్ని అందిస్తుంది, ఉద్యోగావకాశాల ను అందించడం మరియు ఆర్థిక , వ్యాపార సేవలకు ప్రజా సేవలను అందించడం వంటివి కల్పించి ఆర్థిక పనితీరును మెరుగుపరుస్తాయి మరియు సాంప్రదాయ కొత్త ఎగుమతి అవకాశాలను  అందిస్తాయి.

25. పశ్చిమ విక్షోభాలు  అనేవి తూర్పు మధ్యధరా సముద్రం మీదుగా ఏర్పడే తుఫాను తుఫానులు, ఇవి మన దేశంలోని వాయువ్య ప్రాంతాలకు చేరుకోవడానికి ముందు ఇరెక్ ఇరాన్ అఫ్ఘనిస్తాన్ మరియు పాకిస్తాన్ మీదుగా తూర్పు వైపు ప్రయాణిస్తాయి.వీని కారణంగా భారత పశ్చిమ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. ఇవి అక్కడి గోధుమ పంటకు చాలా ఉపయోగకరం.

26. హివేర్ బజార్‌లో నాలుగు ఉత్తమ పద్ధతులు 1. వారు చెట్ల నరికివేతను నిషేధించారు2. పశువులను మేపుటను నిషేధించారు 3. కుటుంబ నియంత్రణ 4. మద్య నియంత్రణ

27. 1)సుబాష్ చంద్ర బోస్  2)జర్మని లో హిట్లర్ ని కలిసేను . సైన్య ఏర్పాటులో జపాన్ సహాయం చేసింది.

28. 1) ఉత్తరం నుండి దక్షిణం -3214 కి. మీ.  మరియు తూర్పు నుండి పడమర -2993 కి. మీ. 2)పాకిస్థాన్ & చైనా

## <u>సెక్షన్-4</u>

29. ఎ ) <u>హిమాలయాల ప్రాముఖ్యత:-</u> హిమాలయాల వల్ల భారతదేశ  శీతోష్ణస్థితి అనేక విధాలుగా ప్రభావితం అవుతుంది. ఇవి భారతదేశ ఉత్తర సరిహద్దులో రక్షణ కవచాలుగా ఉండి తీవ్ర చలికాలంలో మధ్య ఆసియా నుండి వచ్చే చల్లటి గాలులను అడ్డుకుంటాయి. వేసవిలో వర్షాలకు, పశ్చిమ కనుమలు దాటిన తరువాత ప్రాంతంలో రుతుపవన తరహా శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం. అవే లేకపోతే ఉత్తర ప్రాంతం పొడిగా ఉండేది. హిమానీనదాల నుంచి నీళ్లు అందటంతో హిమాలయ నదులు సంవత్సరం పొడవునా నీళ్లు కలిగి ఉంటాయి. ఈ నదులు కొండలనుంచి కిందకి తెచ్చే ఒండ్రుమట్టి వల్ల మైదాన ప్రాంతాలు చాలా సారవంతంగామారాయి.

(లేదా )

బి) 1. 2013లో భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం అనే ఒక కొత్త చట్టం చేసింది. 2. ఇది ప్రజలకు ఉన్న ఆహారాన్ని పొందే హక్కుకు చట్టబద్ధతనిచ్చింది. 3. భారతదేశంలోని మూడింట రెండు వంతుల జనాభాకు ఇది వర్తిస్తుంది. 4. ఈ చట్టం ప్రకారం తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలలోని ప్రతి వ్యక్తికి సబ్సిడీ ధరకు 5 కిలోల ఆహార ధాన్యాలు అందుతాయి. 5. 'పేదవాళ్లల్లో అత్యంత పేదలకు 35 కిలోలు ఇవ్వాలి. కొన్ని సంవత్సరాలపాటు కేంద్ర ప్రభుత్వం బియ్యం, గోధుమ, చిరుధాన్యాలను వరసగా 3,2,1 రూపాయలకు అందిస్తుంది. 6.ఈ చట్టం ప్రకారం అవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా 75 శాతానికి, పట్టణ జనాభాలో 50 శాతానికి ప్రజా పంపిణీద్వారా  ఆహార ధాన్యాలను కొనుగోలు చేసే హక్కు ఉంది. ప్రభుత్వం ఆహార ధాన్యాలను అందించే పరిస్థితిలో లేకపోతే ప్రజలు వాటిని కొనుకోటానికి నగదు

ఇవ్వాలి. ఈ చట్టం ప్రకారం గర్భిణి స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, అంగనవాడికి వచ్చే 1-6 సంవత్సరాలపిల్లలకు, బడికి వచ్చే 6-14 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టాలి.

30. ఎ )దురహంకారపూరిత జాతీయతావాదం ప్రపంచ యుద్ధాలకు ఒక ముఖ్య కారణం. 1.జాతీయతావాదం అనే భావజాలం ఒక మంచి ప్రేరేపణ. ఆధునిక జాతీయ రాజ్యాలు ఏర్పడటానికి, జర్మనీ, ఇటలీల ఏకీకరణకు ఇది కారణం అయ్యింది. 2. అయితే ఈ భావజాలం తమ పట్ల గర్వాన్ని,ఇతరుల పట్ల ద్వేషాన్ని కలిగించటానికి కూడా వాడుకున్నారు.3. యూరపులోని దేశాల మధ్య ఈ ద్వేషం 19వ శతాబ్దంలో క్రమేపీ పెరుగుతూ వచ్చింది. 4. 1923 నుంచి ఇటలీలో ఫాసిజం, జర్మనీలో నాజీజం రెండూ కూడా విధ్వంసకర రూపంలోని దురహంకారపూరిత జాతీయతా వాదాలు. 5.ఫాసిస్టులు దురహంకారపూరిత జాతీయతా వాదాన్ని రెచ్చగొట్టి, ప్రపంచాన్ని జర్మనీ విజేతగా పాలిస్తుందన్న చిత్రాన్నిచూపించి యూరపులోని ఇతర దేశాలకు వ్యతిరేకంగా జర్మన్ ప్రజలను సమీకరించసాగారు.

(లేదా )

బి) 1. శాంతిని కాపాడే పేరుతో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉన్న ఉద్యమాలకు స్పందిస్తూ పౌరహక్కులకు భంగం కలిగేలా ప్రభుత్వం అనేక తీవ్రమైన చట్టాలను చేసింది.

2 ప్రభుత్వాన్ని తనకు వ్యక్తిగతంగా ప్రధానమంత్రి మలుచుకోంటోందని కూడా ప్రతిపక్షాలు ఎయిబాయి.

3. ఈ పరిస్థితులలో 1971 ఎన్నికలలో ప్రజా ప్రతినిధుల చట్టంలోని కొన్ని అంశాలన అతిక్రమించిందంటూ లోకసభకు ఇందిరాగాంధీ ఎన్నికలను అలహాబాదు కోర్టు రద్దు చేసింది. అయితే ఆమె సుప్రీంకోర్టు నుండి నిలుపుదల ఆదేశాలు తెచ్చుకుంది.

4. కొన్ని రోజుల తరువాత జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం మరింత తీవ్రతరం కావడంతో ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది.

5. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శాంతిభద్రతలు నెలకొల్పడానికి దేశ సమగ్రతను కాపాడటానికి, సామాజిక, ఆర్థిక మార్పులను కొనసాగించటానికి అది అవసరమయ్యిందని ప్రభుత్వం సమర్థించుకుంది.

6. దీనివల్ల ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. దేశంలో శాంతి భద్రతలకు అవసరమంటూ ప్రభుత్వం అనేక అనిచివేత చర్యలకు పాల్పడింది. అనేక ప్రాథమిక హక్కులు నిలిపివేశారు. ఏ కారణం లేకుండా అరెస్టు చెయ్యటం, హింసించటం, పౌర హక్కులకు భంగం కలిగించటం వంటి అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి.

7. ఈ కాలంలో దేశ సమైక్యతను బలపరచటం, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని న్యాయస్థానాల నుండి కాపాడటం వంటి వాటికోసం రాజ్యాంగం 42వ సవరణ చేసినప్పటికీ వాస్తవంలో దీనివల్ల దేశ ప్రజాస్వామ్యం బలహీనపడింది.

31. ఎ) 1.ప్రపంచీకరణ వల్ల వినియోగదారులు, ప్రత్యేకించి పట్టణాలలోని సంపన్నులకు మేలు జరిగింది. 2.వీళ్లు ఎందుకోటానికి ఇప్పుడు ఎన్నో వస్తువులు లభిస్తున్నాయి. 3.అనేక ఉత్పత్తులలో నాణ్యత పెరిగి, ధరలు తగ్గాయి. ఫలితంగా ఈ ప్రజలకు అంతకు ముందు సాధ్యం కానంతగా మెరుగైన జీవన ప్రమాణాలను అనుభవిస్తున్నారు. 4. ఉత్పత్తిదారులు,కార్మికులపై ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు. 5.బహుళజాతి సంస్థలు భారతదేశంలో తమ పెట్టుబడులను పెంచాయి. అంటే భారతదేశంలో పెట్టుబడులు పెట్టటం వాళ్లకు లాభసాటిగా ఉంది. 6.సెల్‌ఫోన్లు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్, శీతల పానీయాలు,ఫాస్ట్ ఫుడ్ వంటి పరిశ్రమలలోనూ, పట్టణ ప్రాంతాలలో బ్యాంకింగ్ వంటి సేవలలోనూ బహుళజాతి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఈ ఉత్పత్తులకు సంపన్న కొనుగోలుదారులు అధిక సంఖ్యలో ఉన్నారు. 7.ఈ పరిశ్రమలు, సేవలలో కొత్త ఉద్యోగాలు ఏర్పడ్డాయి. ఈ పరిశ్రమలకు ముడి సరుకులు అందించే స్థానిక సంస్థలు కూడా లాభపడ్డాయి. 8.భారతదేశ అతి పెద్ద కంపెనీలలో అనేకం పెరిగిన పోటీవల్ల ప్రయోజనం పొందాయి. 9.వాళ్లు కొత్త సాంకేతిక విజ్ఞానంలోనూ, ఉత్పత్తి పద్ధతులలోనూ పెట్టుబడులు పెట్టి

ఉత్పత్తి ప్రమాణాలను పెంచారు. 10.విదేశీకంపెనీలతో కలిసి పనిచెయ్యటం ద్వారా కొన్ని కంపెనీలు లాభపడ్డాయి.అంతేకాదు, 11.ప్రపంచీకరణ వల్ల కొన్ని పెద్ద భారతీయ కంపెనీలు స్వయంగా బహుళజాతి సంస్థలుగా ఎదిగాయి! టాటా మోటర్స్ (వాహనాలు),ఇన్ఫోసిస్ (IT), రా బాక్సీ (మందులు), పెయింట్స్ (రంగులు), సుందరం ఫాస్టెనర్స్ (నట్టులు,బోల్టులు) వంటి భారతీయ కంపెనీలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా లావాదేవీలు కలిగి ఉన్నాయి.

(లేదా)

బి) భూమి వేడెక్కటానికి కారణాలు :- 1. భూమి వేడెక్కడం అనే ప్రక్రియ పారిశ్రామిక విప్లవం నుండి ప్రారంభమయ్యింది.

2. ప్రస్తుతం భూమి వేడెక్కడానికి మానవ చర్యలే ముఖ్య కారణం.

3. వంటచెరకు మరియు ఇతర మానవ అవసరాల కొరకు అడవులను విపరీతంగా నరికివేయడం వల్ల వాతావరణ సమతుల్యము దెబ్బతిని భూమి వేడెక్కుతుంది.

4. ఇంధనాలను ఎక్కువగా వాడటం వల్ల కార్బన్ మైనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అయి వాతావరణ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

5. మోటారు వాహనాలు, ఇంధన వనరుల వల్ల విడుదలైన క్లోరోఫ్లోరో కార్బన్లు ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి.

6. పారిశ్రామిక వ్యర్థాల వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది.


7. గనుల త్రవ్వకము, భవన నిర్మాణాలు, వ్యవసాయ పద్ధతులు, అణుపరిశోధనలు మొదలగునవి పర్యావరణాన్ని దెబ్బతీసి భూగోళము వేడెక్కడానికి దోహదం చేస్తున్నాయి.


నివారణా చర్యలు :- 1) అడవులను విరివిగా పెంచడము 2) శిలాజ ఇంధనములు వాడకాన్ని తగ్గించడము 3) పునరుత్పాదక ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహించడం 4) క్లోరోఫ్లోరో కార్బన్ విడుదలను తగ్గించుటకు గాను మోటారు వాహనాల వినియోగాన్ని తగ్గించాలి. 5) పారిశ్రామిక వ్యర్థాలను రీసైక్లింగ్ చేయటం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించటము 6) ఎరువుల వాడకాన్ని తగ్గించటం మొదలగు చర్యలను పాటించడం ద్వారా భూగోళం వేడెక్కడాన్ని తగ్గించవచ్చు.

32. ఎ) I) రష్యా , 1917 ii) రష్యా లో అంతర్గత తిరుగుబాటు , విప్లవం iii)రష్యా లో సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ ఏర్పాటు iv)వేగవంతమైన పారిశ్రామికీకరణ , వ్యవసాయంలో భూముల ఏకీకరణ

(లేదా)

బి) ప్రతి శతాబ్దానికి యుద్ధాల వల్ల ఆ శతాబ్ద జనాభాలోప్రతి వెయ్యిమందిలో ఎంతమంది చనిపోయారో తెలియచేస్తుంది. అంటే 16వ శతాబ్దంలో ప్రతి వెయ్యిమందికి నలుగురు కంటే తక్కువమంది చనిపోగా చివరి శతాబ్దంలో అది 44 మందికి పెరిగింది – అంటే సుమారు 4.5% ప్రజలు . మరణాలు, విధ్వంసం ప్రపంచం అప్పటివరకు చూసిన యుద్ధాలకంటే రెండు ప్రపంచ యుద్ధాలు భిన్నమైనవి. అంతకు ముందు కనీ, వినీ ఎరుగనంత మరణాలు, విధ్వంసాలు సంభవించాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో కోటి మంది చనిపోయారు. రెండవ ప్రపంచ యుద్ధ పరిణామాలు మరింత తీవ్రంగా ఉన్నాయి. దీని వల్ల 2.2-2.5 కోట్ల సైనికులు చనిపోయారు. అంతేకాకుండా సుమారుగా 4-5.2 కోట్ల పౌరులు కూడా చనిపోయారు. దీంట్లో హెలో కాస్ట్ లో చనిపోయిన 60 లక్షల యూదులు, జపానులోని నాగసాకి, హిరోషిమాలపై అమెరికా వేసిన అణుబాంబు వల్ల వెంటనే చనిపోయిన 1,50,000 నుంచి 2,46,000 పౌరులు ఉన్నారు. ఈ అణుబాంబుల వల్ల ల్యుకీమియా, క్యాన్సర్ వంటి సమస్యలు దశాబ్దాల పాటు కొనసాగాయి.




**Signature of the Social Studies Teacher** **Signature of the Headmaster.**